01ATP19F_01ATP19F.qxd 19-11-2023 PM 10:31 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 20 నవంబర్ 2023 పేజీలు : 04

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్ళాలి

-కేంద్ర వ్యవసాయ, రైతుసంక్షేమ శాఖ మంత్రి శోభాకర్లందజే

మహిళా దినోత్సవంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి శోభాకర్లందజే, శోభాయమానంగా అలంకరించి సత్యసాయి మహాసమాధి

పుట్టపర్తిరూరల్, నవంబర్ 19. ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో ఆత్మస్థైర్యంతో ముందుకెళ్ళి రాణించాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శోభాకర్లందజే పేర్కొన్నారు. ఆదివారం ప్రశాంతి నిలయం సాయికుల్వంత్ సభామందిరంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెతో పాటు హెచ్.రాజమాత ప్రమోదాదేవి వడియార్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఉదయమే సత్యసాయి విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున సభావేదిక వద్దకు బ్రాస్‌బ్యాండ్‌తో ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ, ఈ యేడాది మహిళా దినోత్సవానికి తాను ఒక్కడకు రావడం ఆనందంగా ఉందన్నారు. సత్యసాయి మహిళా సమానత్వంగా ఉండాలని కోరుకునే వారన్నారు. నేటి యుగంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవన్నారు. సత్సఆయి తన ఆధ్యాత్మిక బోధనలలో కూడా మహిళపాత్ర గొప్పదని చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆధ్యాత్మికతతో పాటు స్వశక్తితో మహిళలు ఎదగాలని, పురాణాల్లో సైతం మహిళలకు అగ్రస్థానం లభించిందన్నారు. రాజమాత ప్రమోదాదేవి మాట్లాడుతూ, 1990లో తాను మొదటి సారిగా ప్రశాంతి నిలయాన్ని సందర్శించడం జరిగిందన్నారు. సత్యసాయి మైసూర్‌ప్యాలెస్‌కు వచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని నిలపడానికి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు గొప్పవన్నారు. తదుపరి

మహాసమాధి వద్ద సత్యసాయి చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

యూరోపియన్ దేశాల సలహాదారు పెట్రాకాలినోవీన్స్కి మాట్లాడుతూ, సత్యసాయిని అనుసరించిన మహిళలు ట్రస్ట్ కార్యకలాపాల్లో వారి పాత్ర గొప్పదని, యేడా మహిళా దినోత్సవం జరుపుకుంటూ మహిళల శక్తిని సమాజంలో మహిళల పాత్ర గురించి చర్చించుకోవడం మంచి సంప్రదాయమన్నారు. అనంతరం విద్యార్థులు భక్తిగీతాలు ఆలపించారు. ట్రస్ట్ వర్గాలు అతిథులకు బాబా చిత్రపటాలు అందించి సత్కరించారు.

చిన్నారుల చదువు, ఆరోగ్యం, వ్యక్తిగత భద్రత పట్ల జాగ్రత్త తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 19 ప్రభాతవార్త

చిన్నారులను చక్కగా చేసుకోవాలని, చిన్నారుల చదువు, ఆరోగ్యం, వ్యక్తిగత భద్రత పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 14 నుండి 20వతేదీ వరకు నిర్వహిస్తున్న బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ పిడి శ్రీదేవి ఆధ్వర్యంలో బాలల సంరక్షణ విభాగం వారు ఆదివారం నగరంలోని బాలసదనం, శిశుగృహంలో చిన్నారులకు ఆటలపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులతో ముచ్చటిస్తూ దత్తత ప్రక్రియ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఐసిడిఎస్ పిడి బాల సదనానికి చెందిన ముగ్గురు చిన్నారులకు సంబంధించిన ఆధార్ నమోదు అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్ స్పందిస్తూ పిల్లల వివరాలు కలెక్టర్ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. అనంతరం బాలసదనం ఆవరణలో మొక్కలు నాటి పాటల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందచేశారు. ఈ కార్య క్రమంలో ఇన్‌చార్జ్ డిసిపిఒ వెంకటేశ్వరి, ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ, ఎల్‌సిపిఒ సంధ్యారాణి, శిశు గృహ మేనేజర్ దీప్తి, లక్ష్మీదేవి, బాలసదనం సూపరింటెండెంట్ నేతాజీ, డిహెచ్ఎల్ కో ఆర్డినేటర్ కృష్ణమాచారి, నాగలక్ష్మి, సంధ్య, బోయ రాజేష్, కుమార్, వెంకటేకుమార్, వసంతలక్ష్మి, ఆనంద్, సురేష్, సుహాసిని, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

రాష్ట్రానికి జగన్ అవసరామా..?

- అడ్డగోలుగా బిల్లులు చేసిన అధికారులపై చర్యలు తప్పవు - జగన్ పాలనపై ధ్వజమెత్తిన కందికుంట

కో నేరును చూపుతున్న టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట, నిరసన వ్యక్తం చేస్తున్న కందికుంట వెంకట ప్రసాద్, జనసేన నాయకులు

కదిరి, నవంబర్ 19 ప్రభాతవార్త

సంక్షేమం, అభివృద్ధిని విస్మరించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి అవసరమా అని..? కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఆరోపించారు. టీడీపీ, జనసేన పార్టీల పిలుపు మేరకు గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని కోనేరు వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సైకో జగన్‌పోవాలి రాష్ట్రం అభివృద్ధి చెందాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కందికుంట వెంకట ప్రసాద్ మ ఈడియాతో మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం నాలుగున్నరర సంవత్సర కాలంలో ప్రజలకు చేసింది శూన్యమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి విస్మరించిన వైకాపా సర్కార్ అభివృద్ధిలో భాగమైన రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. సామాన్య ప్రజా నీకం రోడ్లపై చర్చించుకుంటున్నారన్నారు. గాండ్లపెంట, ఎన్‌పికుంట మండలాల ప్రజలు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్య పరిష్కరించాల్సిన అధికార పార్టీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. ప్రముఖ ప్రఖ్యాతి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకోవడానికి భక్తులు ఈ మార్గం నుంచి ఎక్కువగా వస్తున్నారని రోడ్ల దుస్థితి చూసి ఊరిబయటే తిట్ల పురానం ప్రారంభిస్తారని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికే స్థానిక ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యేగా ప్రమాణం చేయగానే టెండర్‌కు ముందే బైపాస్ రోడ్డు పూర్తి చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. రోడ్లపైకి వచ్చి నిరసన క ఆర్యక్రమం తెలిపితే కానీ బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించారని, నేటికీ పనులు పూర్తి కాలేదన్నారు. ప్రజా ప్రతినిధి ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో పెయిడ్ ఆర్టికల్ రూపంలో అభివృద్ధి చేయలేనప్పటికీ అభివృద్ధి చేసినట్లు రాయించుకుంటున్నట్లు ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. అన్ని వర్గాలను నిండా ముంచిన జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ఎందుకు అవసరమో పార్టీనే తెలపాలని కందికుంట డిమాండ్ చేశారు. జగన్ భూమిపై తిరగడమే మరిచి గాల్లో ప్రయాణి స్తున్నా రని, ప్రజా సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. అభివృద్ధిని విస్మరించిన ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రానికి అవసరమా అని ప్రజలు చర్చిం చుకుంటున్నారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బృగ తీర్థంలో శవాలు తేలడం చూడలేదని స్థానిక ప్రజా ప్రతినిధి ఏ ముహూర్తాన కాలు మో పారో కానీ వరదలు వచ్చి శవాలను చూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అభివృద్ధి పేరుతో కోనేరు నాశనం చేశారని, అడ్డగోలుగా బిల్లులు చేసిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే మార్చిలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభవముతాయని కోనేరులో సా్నానం ఆచరించి అవకాశం లేకుండా పోయిందన్నారు. బృగ తీర్థంలో స్నానం చేస్తే మీ ఆసుపత్రికి రోగులు వస్తారేమో కానీ భక్తుల పాపాలు పోవన్నారు. కోనేరులో భక్తులు స్నానాలు చేసి రోగాలు రావాలని ప్రజా ప్రతినిధి కోరుకుంటున్నారని, ప్రజా ప్రతినిధి ప్రజలకు చెప్పాలని అవసరం ఎంతైనా ఉందన్నారు. మారుమూల గ్రామాలకు గుంతల రోడ్లు తప్పా అభివృద్ధి కనపడటం లేదన్నారు. ఎన్నికల ముందు కదిరి అభివృద్ధి చర్చ వేదికలో పాల్గొన్న సభ్యులు అభివృద్ధిని విస్మరించిన స్థానిక ప్రజా ప్రతినిధిని ప్రశ్నించాలన్నారు. అభివృద్ధి విషయంలో విఫలమైన వైకాపా సర్కార్ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. వైకాపా ఇచ్చిన హామీలు తుంగలోకి తొక్కి విస్మరించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమం పేరుతో నిట్టనిలువున దోపిడి చేస్తున్నారే తప్పా సంక్షేమం అమలు చేయలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గుంతల రోడ్ల మరమ్మత్తును వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే వచ్చే రోజుల్లో మరింత స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బైరవప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టిడిపి ఓట్ల తొలగింపునకు వైసీపీ కుట్ర

- అధారాలు బయపెట్టిన మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, నవంబర్ 19 ప్రభాతవార్త:

తప్పుడు హామీలతో దొంగ ఓట్లతో విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లి ఎన్నికల్లో లబ్ది పొందాలని వైసీపీ కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు.

ఆదివారం పట్టణంలోని తన నివాసంలో ఆయన విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, సానుభూతి పరుల ఓట్లను తొలగించే కుట్రకు వైసీపీ తెరలేపిందన్నారు. అందులో భాగంగా రాయదుర్గం నియోజకవర్గంలో 2,58,826ఓటర్లు ఉండగా వైసీపీ నాయకులు 32,279ఓట్లను తొలగించాలని ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేశారన్నారు. సదరు ఫిర్యాదులో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుడు మండల అధ్యక్షుడుగా పనిచేసిన కాదలూరు మోహన్‌రెడ్డి పేరు ఉండటం గమనార్హమన్నారు. పోలింగ్ బూత్ నెంబర్ 33సిరియల్ నెంబర్ 701లో ఉన్న మోహన్‌రెడ్డితో పాటు వారి సమీప బంధువులు ఎనిమిది మంది పేర్లను తొలగించాలని వైసీపీ కుట్రలు చేస్తోందన్నారు. అ

లాగే బొమ్మనహాళ్ మండలం ఎల్‌బి నగర్, బొమ్మనహాళ్ గ్రామాల్లో టిడిపి నాయకులు ఓట్లను తెలంగాణలో ఉన్నాయని వైసీపీ తప్పుడు ఫిర్యాదు చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ రాయదుర్గం నియోజకవర్గంలో ప్రతి బూత్‌లో భౌతికంగా చేసిన తనిఖీలో 8094మంది చనిపోయిన ఓటర్లు ఉంటే వాటిని ఎందుకు తొలగించలేదని కాలవ ప్రశ్నించారు. వాటితో పాటు డబుల్ ఎంట్రీ 730, నకిలీ ఓట్లు 110, వలస వెళ్లిన వారఉ 3124 మందిని టిడిపి గుర్తించిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవన్నారు. అధికారపార్టీ ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుల ఆధారంగా ఓట్లను తొలగిస్తే, ప్రజాస్వామ్యానికి పెనుప్రమాదం

విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

సంభవించే అవకాశం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీకి బలంగా, ఏకపక్షంగా ఉన్న గ్రామాల్లో ఓట్లను తొలగించేందుకు ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పెద్ద ఎత్తున కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. ఇటీవల బొమ్మనహాళ్, ఎల్‌బి నగర్ గ్రామాల్లో టిడిపి సానుభూతి పరుల ఓట్లను తొలగించడం పూర్తిగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. రాయదుర్గం ఓట్లపై వైసీపీ చేస్తున్న కుట్రలను ప్రజాస్వామ్య వాదులంతా అర్థం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కాపు కుట్రలను తిప్పికొట్టడానికి మేధావులు, ప్రజలు అంతా ఐకమత్యంగా నిలవాల్సిన సమయం అసన్నమైందన్నారు. వైసీపీ తప్పుడు ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, రాష్ట్ర మాజీ చేనేత డైరెక్టర్ టంకశాల హనుమంతు, జిల్లా అధికార ప్రతినిధి పొరాళ్ల పురుషోత్తం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్లు గాజుల వెంకటేశులు, కడ్డిపుడి మాహబూబ్‌బాషా, ప్రధాన కార్యదర్శి ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రముగ్ధులను చేసిన సంగీత విభావరి

పుట్టపర్తిరూరల్,నవంబర్ 19, ప్రభాతవార్త

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో సాయికుల్వంత్ సభామందిరం నందు నిర్వహించిన సంగీత విభావరి సాయిభక్తులను మంత్ర ముగ్ధులను చేసింది. ఆదివారం సాయంత్రం ప్రముఖ సంగీత విధ్వాంసులు సుధా రఘునాథన్ బృందం నిర్వహించిన ఈ సంగీత కచేరి, విశ్వనాథన్ బృందం ఆలపించిన సాయి నామామృతంతో భక్తకోటిని తరింపజేశారు. అనంతరం మహామంగళహారతితో ఆదివారం వేడుకలు ముగిశాయి.

సంగీత విభావరి నిర్వహిస్తున్న దృశ్యం

కళాకారులను సత్కరిస్తున్న దృశ్యం

సత్యసాయి మహాసమాధి వద్ద ఆశీస్సులు అందుకుంటున్న కళాకారుల బృందం

కురుబల గుడికట్ల ఉత్సవాల్లో తోపులాట

- అట్టహాసంగా ఉత్సవాలు - హెలీ క్యాప్టర్ ద్వారా పూల వర్షం - ప్రధాన వీధుల్లో బీరప్ప దేవుళ్ల ఊరేగింపు

వీధుల్లో బీరప్ప దేవుళ్లను ఊరేగిస్తున్న దృశ్యం

అనంతపురం, నవంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కేంద్రంలో ఆదివారం అట్టహాసంగా జరిగిన కురుబల గుడికట్ల ఉత్సవాల సభలో తోపులాట, నేతల వాదోపవాదాల మధ్య అర్థాంతరంగా ముగిశాయి. నేతలు ప్రసంగాలు పూర్తిగా కాకుండానే సభను ముగించారు. తోపులాట మధ్య రాష్ట్ర మంత్రి ఉషాచరణ్ సభ నుంచి నిష్క్రమించారు. ఈ పరిస్థితిలో వివాదం సర్దుమణిగేందుకు జిల్లా కురుబ సంఘం నేతలు జై కురుబా జై కురుబ అంటూ నినాదాలు చేస్తూ నేతలు ఒకరినొకరు వాగు విదానం చేయకుండా వేదికపై నుంచి కిందికి పంపారు. కొందరు పోలీసులు అధికారులు కూడా వేదిక పైకెక్కి సర్ది చెప్పాల్సి వచ్చింది. వివరాల్లోకి వె ళ్తే జిల్లా కురుబ సంఘం, రాష్ట్ర కురుబ సంఘం నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రమైన అనంతపురం జిల్లా కేంద్రంలో ఆదివారం గుడికట్ల ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని

వేదికపై వాదులాడకుంటున్నకురువ సంఘం నాయకులు

నిర్ణయించారు. ఆ మేరకు అనంతపురం, సత్యసాయి జిల్లాల నుంచి పార్టీలకు అతీతంగా కురుబ సామాజిక వర్గం వారిని తరలించేందుకు యత్నించారు. వైఎస్ఆర్‌సిపి, తెలుగుదేశం పార్టీలో వివిధ పదవుల్లో ఉన్న కురుబ సామాజిక వర్గం నేతలు జన సమీకరణలో కీలకంగా వ్యవహరించారు. ఈ మేరకు అనంతపురం నగరానికి జనం బాగా తరలివచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బీరప్ప దేవుళ్ల ప్రతిమలను తీసుకొచ్చారు. అంగరంగ వైభవంగా నగరంలో ఊరేగించారు. ఊరేగింపు తర్వాత ప్రభుత్వ జూనియర్ క ళాశాల ప్రాంగణంలో సభ నిర్వహించారు. సభలో పాల్గొన్న వేలాది మంది జనంపై హెలీక్యాప్టర్ ద్వారా పూల వర్షంకు రిపించారు. దీంతో సభకులు ఆనందానికి గురయ్యారు. గుడికట్ల ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. అయితే ఉత్సవాల చివరల్లో జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో కురుబలు ఐక్యంగా ముందుకెళ్లాలని, అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ సమయంలో హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ.. కురుబల ఐక్యంగా ఉండాలని, వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అయితే నాయకులే కొందరు బాలేరని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి సభలో ప్రసంగాలే లేవని చెప్పి మళ్లీ మాట్లాడిస్తున్నారే అన్నట్లు తెలిసింది. దీనిపై తనదైన శైలిలో ఎంపి గోరంట్ల మాధవ్ సభలో బికె పార్థసారది వైపు చేతులు ఇవ్వడం కనిపించింది. ఆ తర్వాత ఒకరినొకరు మాట్లాడుకోవడం, తోపులాట జరిగింది. దీంతో వేదిక కింది భాగంలో ముందర ఉన్నవారు కేకలు వేయ డంతో వేదికపై కురుబ సంఘం నాయకులు తోపు లాడుకున్నారు. ఎంపి గోరంట్ల మాధవ్‌కి సర్దిచెప్పేందుకు సిపిఐ నేత జగదీష్, జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు యత్నించారు. ఆ తర్వాత అర్థాంతరంగా సభ ముగించారు. కార్యక్రమం బాగా జరిగింది. చివర్లో తో పులాట జరగడం పట్ల సామాన్య కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో కూడా జూనియర్ కాలేజీలో జరిగిన కురుబ సంఘం జిల్లా సమావేశంలో నేతలు వాదులాడుకోవడం వల్ల అప్పట్లో ముఖ్య అతిథిగా వచ్చిన కర్ణాటక సీఎం సిద్దరామయ్య సభ నుంచి అర్థాంతరంగా వెళ్లిపోయినట్లు కొందరు గుర్తు చేస్తున్నారు. జిల్లా గుడికట్ల ఉత్సవాల్లో జిల్లా కురువ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు, రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు, కురుబ ఎన్నికల కమిటీ అధ్యక్షులు నెమలి వరం ఈశ్వరయ్య, అసోషియేట్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్, మాజీ మంత్రి శంకర్‌నారాయణ, ఎంపి గోరంట్ల మాధవ్, కురుబ కార్పోరేషన్ ప్రెసిడెంట్ కోటి సూర్యప్రకాష్, టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు పార్థసారధి, మాజీ మేయర్ పరుశురామ్, టిడిపి నాయకులు శివబాల, నాగరాజు, మల్లికార్జున, ప్రజలు పాల్గొన్నారు.

గుడికట్ల ఉత్సవాలలో హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపిస్తున్న దృశ్యం

వాల్మీకి విగ్రహావిష్కరణలో పాల్గొన్న దీపిక

దీపికను సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీ 1వవార్డులోని కొట్నూరులో ఆదివారం జరిగిన వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాల్మీకి గొప్ప మహర్షి అని ఆయన రచించిన రామాయణం అందరికి ఆదర్శమని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు దీపికాను సన్మానించారు.

రక్ష అకాడమిలో రక్తదాన కార్యక్రమం

చిలమత్తూరు, నవంబర్ 19 ప్రభాతవార్త

రక్తదానం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని కొడికొండ చెక్‌పోస్టులో గల జిఎంఆర్ అనుబంధ సంస్థ రక్ష అకాడమిలో పనిచేసే విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్ష అకాడమి విద్యుత్ ఉద్యోగులు హబిబుల్ల, మల్లినాయక్, శ్రీనివాసులు, రియాజ్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ విశ్వనాథ్‌లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమన్నారు. యువతరం రక్తదాన శిబిరాలను నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో రక్ష అకాడమి సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఏఈ లేక ఇబ్బందులు

అగళి, నవంబర్ 19 ప్రభాతవార్త

అగళి మండలంలో ట్రాన్స్‌కో ఏఈ అనారోగ్యంతో మృతి చెందడంతో సదరు ఇంజినీరింగ్ పోస్టు ఖాళీగా ఉంది. ఖాళీగా ఉండటం మూలంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాన్స్‌కో ఏఈ ఉంటేనే రైతులకు అవసరమైన కొత్త సర్వీసులు కానీ, 25కెవి, 63కెవి, 100 కెవి లాంటి ట్రాన్స్ ఫార్మర్లు అవసరమైనా కూడా ట్రాన్స్‌కో ఏఈ రైతులకు సంబంధించి బోర్ల వివరాలు, హార్ స్ పవర్ ఎంత అవసరమో ఎస్టిమేషన్ వేసి ఉన్నతాధికారులకు రెఫర్ చేయడం మూలంగా రైతులకు విద్యుత్ కనెక్షన్లతోపాటు ట్రాన్స్ ఫార్మర్లను అమరుస్తారు. వందలాది మంది రైతులు విద్యుత్ సర్వీసుల కోసం ట్రాన్స్‌ఫార్మర్ల కోసం ట్రాన్స్‌కో ఏఈ వ ద్దకు తిరిగారు. డిఇ, ఎస్ఈలు రైతుల సీనియారిటీని బట్టి సర్వీసులను మంజూరు చేస్తారు. కానీ ట్రాన్స్‌కో ఏఈ లేని కారణంగా రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం డబ్బులు చెల్లించారు కానీ ఆ సర్వీసులను మంజూరు చేయాల్సి ఉంది. గతంలో పని చేసిన ట్రాన్స్‌కో ఈఏ కూడా రైతులకు సక్రమంగా సర్వీసులు అందక ఇబ్బందులు పెట్టారని రైతులు అంటున్నారు. రైతులు హార్స్ పవర్ మేరకు ఎంత చెల్లించాలో అంతకన్నా రైతుల వద్ద నుంచి అధఃజకంగా డబ్బులు వసూలు చేయడంతో రైతులు గతంలో ఇబ్బందులు పడ్డారు. ఉన్నతాధికారులకు సదరు విషయమై సమాచారం పంపక ఇక్కడికి ఇక్కడే సర్దుబాటు చేయడం మూలంగా ఆ సమస్యలు బయటికి రావడం లేదు. ట్రాన్స్‌కోలో రైతుకలు సంబంధించి డబ్బుల విషయంలో ఇబ్బందులు పడుతున్నామని, రైతులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. లక్షలాది రూపాయలు రైతుల నడ్డి విరిచి దండుకున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. కావున ఖాళీగా ఉన్న ట్రాన్స్‌కో ఏఈ పోస్టులో మంచి, ప్రతిభ కలిగిన ఏఈని, ఎలాంటి అవకతవకలకు పాల్పడని ట్రాన్స్‌కో ఏఈని నియమించాలని మండల రైతులు కోరుతున్నారు.

పిఆర్ ఇంజినీర్ లేక పడిగాపులు

అగళి, నవంబర్ 19 ప్రభాతవార్త

పంచాయితీ రాజ్ ఇంజినీర్ పోస్టు కూడా ఖాళీగా ఉంది. దానిని ఇంచార్జ్‌లతో నెట్టుకొస్తున్నారు. పంచాయితీరాజ్ ఏఈ ఉంటే సచివాలయాల నిర్మాణాలు కానీ వెల్‌నెస్ సెంటర్లు కానీ, ఆర్‌బికె నిర్మాణాల పరిశీలన, నాడునేడు కింద కోట్లాది రూపాయల విలువైన పనులు పర్యవేక్షించడానికి పంచాయితీ ఏఈ లేదు. దాదాపు 7 కోట్ల విలువైన నాడు నేడు పనులు పాఠశాలల్లో జరుగుతున్నాయి. అదే విధంగా సిమెంట్ రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు ఇలాంటి వాటిని పరిరక్షించడానికి తప్పనిసరిగా రెగ్యులర్‌ఏఈ ఉండాల్సిందే. గతంలో ఐదు మండలాలకు సంబంధించిన పంచాయితీ రాజ్ ఏఈలను అప్పటి డిఇని సిమెంట్ బస్తాలు అవకతవకలు చేశారని, సస్పెన్స్ చేశారు. అప్పటి నుంచి అగళి మండలంలో ఏఈ పోస్టు ఖాళీగా ఉంది. కావున సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ఏఈ పోస్టును భర్తీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షునిగా రాము

జెపికె రామును సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

హిందూపురం టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా హిందూపురం పట్టణానికి చెందిన నాయకుడు జెపికె రామును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆదివారం జిల్లా కేంద్రం పుట్టపర్తిలో జరిగిన సమావేశంలో రామును ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్యులు రామును సన్మానించి శుభాకాం క్షలు తెలిపారు.

గుత్తి ఆర్ఎస్‌లో వ్యక్తి ఆత్మహత్య

వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన దృశ్యం

గుత్తి, నవంబర్ 19 ప్రభాతవార్త

గుత్తి మున్సిపల్ పరిధిలోని ఆర్ఎస్‌లో ఆదివారం సునీల్‌కుమార్ (40) అనే వ్యక్తి ఒ ంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే ఉద్యోగి కుమారుడైన ఇతను మతిస్థిమితం లేక ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఒంటిపై పెట్రోల్ పోసుకని నిప్పటించున్నారు. తీవ్రంగా గాయపడిన అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు గుత్తిలో గడపగడపకు ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, నవంబర్ 19 ప్రభాతవార్త

గుత్తి మున్సిపల్ పరిధిలో సోమవారం గడపగడపకు మన ప్రభుత వ్ం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పర్యటించ నున్నట్లు మున్సిపల్‌చైర్‌పర్సన్ వర్మూరబీ, వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరాలు పేర్కొన్నారు. 15,16వార్డుల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని వారు కోరారు.

ఉమ్మడి తేదేపా జనసేన ఆత్మీయ సమావేశంను విజయవంతం చేయండి

గుండుమల తిప్పేస్వామి

మడకశిర నవంబర్ 19 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు,, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరియు జనసేన పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గ ఇంఛార్జ్ గుండు మల తిప్పేస్వామి ఆధ్వర్యంలో 20వ తేదీ సోమవారం మడకశిర పట్టణంలో ఉదయం 10 గంటలకు బాలాజీ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తా మని తెలుగుదేశం నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంఛార్జులు, రాష్ట్ర కమిటీ నాయకులు, జడ్పిటీసి, మాజీ జడ్పిటీసిలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపిపిలు, ప్రస్తుత సర్పంచులు, మాజీ సర్పంచ్‌లు, ప్రస్తుత ఎంపిటీసీలు, మాజీ ఎంపిటీసీలు, యూనిట్ ఇంఛార్జులు, బూత్ ఇంఛార్జులు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు, తెలుగు యువత, ఐటిడిపి, ఎస్సీ,ఎస్టీ, బిసీ, మైనార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, నందమూరి బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘాల నాయకులు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హజరై ఈ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు తెలిపారు.

గుంతలు పూడ్చలేని ముఖ్యమంత్రి

మూడు రాజధానులు కడతారా

మాట్లాడుతున్న తేదేపా జనసేన నాయకులు

మడకశిర నవంబర్ 19 ప్రభాతవార్త

గుంతలు పూడ్చలేని ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతారా అంటూ తేదేపా మడకశిర నియోజకవర్గ ఇంఛార్జ్ గుండుమల తిప్పేస్వామి అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు,, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరియు జన సేన పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గ ఇంఛార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఆదివారం మడకశిర పట్టణంలోని మధుగిరి రోడ్డును పరిశీలిస్తూ నాలుగున్నర సంవత్సరాలు దాటినా గుంతలు పూడ్చలేదని ఇలాంటి ప్రభుత్వం మూడు రాజధానులు ఎలా నిర్మిస్తుందని ప్రజలు ఎలా నమ్ముతారని ఎద్దేవా చేశారు. ఈ రాక్షస రాజ్యంలో జగన్ ప్రభుత్వం కలెక్షన్ ఫుల్ అభివృద్ధి నిల్ అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయమైనాయని ఇన్ని రోజులైనా ఒక్క గుంతైనా పూడ్చలేదని అన్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతల వల్ల ఎంతోమంది ప్రమాదాల బారిన పడి వికలాంగులయ్యారని మరికొందరు ప్రాణాలు పోగొట్టు కొన్నారని ఇంత జరుగు తున్న వైకాపా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా మొద్దు నిద్ర వదలాలని కోరుతూ జనసైనికులను కలుపు కొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, తేదేపా నాయకులు మల్లికార్జున, డాక్టర్ కృష్ణమూర్తి, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు భక్తర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు సుబ్బరాయుడు, నరసింహరాజు, ప్రధాన కార్యదర్శి కోట్ల రంగేగౌడు, నియోజకవర్గ జనసేన కన్వీనర్ రంగస్వామి, పట్టణ అధ్యక్షుడు శివాజీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రమాదబాధితునికి మధుమతి ఆర్థికసాయం

లేపాక్షి, నవంబర్ 19 ప్రభాతవార్త

లేపాక్షి ఆలయంలో మధుమతికి ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

మండల కేంద్రమైన లేపాక్షికి చెందిన బాబు అనే వ్యక్తి ఇటీవల ప్రమాదానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో లేపాక్షికి విచ్చేసిన వైసిపి నాయకురాలు మధుమతి దృష్టికి స్థానిక వైసిపి నాయకులు తీసుకొచ్చారు. ఇందుకు స్పందిం చిన మధుమతి బాధితుని కుటుంబ సభ్యులను పిలిపించి ఆర్థికసాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా నాయకులు చౌలూరు రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం బాధితులకు ఆర్థిక సహకారం అందచేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఆమె అన్నదాన నిర్వహణకు లక్ష రూపాయలను విరాళం అందచేయడం విదితమే. అనంతరం ఆమె పర్యాటకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాసులు ఆలయ మర్యాదలతో శేషవస్త్రంతో ఆమెను సత్కరించారు. ఆమె వెంట వైకాపా నాయకులు, మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి, రాంప్రసాద్ వున్నారు.

గ్రంథాలయంలో ఇందిరాగాంధీ జయంతి

లేపాక్షి, నవంబర్ 19 ప్రభాతవార్త

ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రం లేపాక్షిలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జయసింహరాజు ఆధ్వ ర్యంలో భారత దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి తో పాటు మహిళా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గ్రంథా లయ అధికారి మాట్లాడుతూ 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి ఉత్సవాలను నిర్వ హించడం జరిగిందన్నారు. ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియా డారు. మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ భారత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

దిశ చట్టంపై అవగాహన

ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, నవంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో ఆదివారం మహిళా దినోత్సవం సందర్భంగా దిశ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాందీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వీర వనితలు ఝాన్సీలక్ష్మీబాయి, సరోజినీనాయుడు, తదితరుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మల్లికార్జున, ప్రభుత్వ జూనియర్ కళాశాల విజయ్‌కుమార్, డిగ్రీ కళాశాల సోమశేఖర్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, పుర ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొల్లాపురమ్మ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి 10 లక్షల విరాళం

విరాళం అందజేస్తున్న వైకాపా నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న కొల్లాపురమ్మ ఆలయ నిర్మాణానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి 10 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ ఆలయ నిర్మాణం మరింత తొందరగా పూర్తి కావాలని ఆదివారం ఈ మొత్తాన్ని వైఎస్ఆర్‌సిపి రాప్తాడు నియోజకవర్గం సీనియర్ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడి ఆలయాల అభివృద్ధికి గ్రామాల అభివృద్ధి, రాప్తాడు నియోజకవర్గం ఎంతో కృషి చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు డీలర్ గోపాల్‌రెడ్డి, చెన్నారెడ్డి, ఓబిరెడ్డి, తాతిరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ఆలయ పూజారి, నాయకులు, దోల రామచంద్రారెడ్డి, సత్యనారాయణరెడ్డి, ప్యాదిండి నరసింహారెడ్డి, ఎస్టిడి శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వివాహ కార్యక్రమంలో మాజీ మంత్రి కాలవ

వివాహ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, నవంబర్ 19 ప్రభాతవార్త:

పట్టణంలోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం ఏలుగు సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న వివాహ కార్యక్రమానికి మాజీ మంత్రి, తెదేపా పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివాహానికి హాజరైన ప్రతిఒక్కరికి ఆయన దాదాపు 600మొక్కలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజి.వీరన్న, కంబాల తిమ్మారెడ్డి, చిన్నమల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయంలో మహిళా దినోత్సవం

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎస్సై కెటి.శ్రీధర్

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథా లయ అధికారి జి.కృష్ణయ్య ఆధ్వ ర్యంలో ఆదివారం చెన్నే కొత్తపల్లి గ్రంథాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి, మహిళా దినోత్సవం, ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమ మునకు ముఖ్య అతిథితులు, చెన్నెకొత్తపల్లి ఎస్సై కెటి.శ్రీధర్, అలాగే విశ్రాంతి, ప్ర ధానోపాధ్యాయులు గంగారెడ్డి, మహిళ హాస్టర్ వార్డెన్ శ్యామల హాజరై య్యారు. ఈ సందర్భంగా వారు ముందుగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రంథాలయ అధికారి, మాట్లాడుతూ.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మన దేశం కోసం చాలా సేవలు చేశారని వారి సేవలు మరువలేనివి తెలియజేశారు. ఎస్సై శ్రీధర్ మాట్లాడుతూ.. దిశ చట్టం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దిశ అప్ ద్వారా మహిళలు సురక్షితం, మహిళలు రక్షించుకోవడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, అలాగే మహిళలు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

లేపాక్షిలో ఉచిత వైద్యశిబిరం

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, నవంబర్ 19 ప్రభాతవార్త

లేపాక్షి మండల కేంద్రంలో మణిశరణ్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు చలపతి, ఉమర్ ఆప్టికల్స్, ముబారక్ ట్రస్ట్, హిందూపురం వైఎస్ఆర్ జనరిక్ మెడికల్స్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత గుండె, కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. స్థానిక ఆర్‌జిహెచ్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. గుండెకు సంబంధించి వ్యాధులు, కంటి సంబంధించిన వ్యాధులు వున్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. గుండె జబ్బులతో బాధపడుతున్న వంద మందికి కిమ్స్ సవేరా వైద్యులు ఎకో, ఈసిజి, తదితర పరీక్షలు నిర్వహించారు. కంటికి సంబంధించిన జబ్బులతో బాధపడుతున్న 200 మందికి పరీక్షలు నిర్వహించి వారిలో శస్త్ర చికిత్సకు అవసరమైన వారిని పుష్పగిరి ఆసుపత్రి తరలించి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నారు. ఈ కార్ యక్రమంలో విత్తన అభివృద్ధి మండలి డైరెక్టర్ రమేష్‌రెడ్డి, జగదీష్, శవన్న, నందకుమార్, హరీష్ గుప్తా, బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ శివప్ప, బిజెపి మండల అధ్యక్షులు బద్రి, ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, నాగరాజు, బంగారు చంద్ర, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ ఇక్రాన్‌ఖాన్, డాక్టర్ షాహిద్, డాక్టర్ ఇమ్రాన్, విహెచ్‌పి అఖిల్‌రాజు, ఆదిత్య,ఫిజియోథెరఫి శ్రీనివాస్, లాయర్ చంద్ర, అబిడ్, షమీం, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో నైట్‌వాచ్‌మెన్ మృతి

బ్రహ్మసముద్రం నవంబర్ 19 ప్రభాతవార్త,

మండలంలోని ప్రాథమిక అరోగ్య కేంద్రంలో నైట్ వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న నరసింహులు(33) అదివారం గుండెపోటుతో మృతిచెందారు.నరసింహులు అధిక భీపితో చికిత్స కోసం కళ్యాణదుర్గంకు 108లో వెళ్తుండగా మార్గమద్యలో మృతిచెందినట్టు భార్య శోభ తెలిపారు.ఇతనికి ఒక బాబు,ఒక పాప వున్నారు.

జర్నలిస్టుల ఇంటిపట్టాల మంజూరు జీఓ బోగస్

- పాత్రికేయులను మభ్యపెట్టే జీఓ - జీఓ 535 పట్ల జర్నలిస్టుల ధ్వజం
- జర్నలిస్టు ఇంటి పట్టాల సాధన కమిటీ ఏర్పాటు

ఎన్నికైన నూతన కమిటీ

ధర్మవరం టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

జర్నలిస్టులకు నివేశన స్థలాలను మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీఓ 535 వట్టి బోగస్‌దని విలేకర్లు మండిపడ్డారు. ఆదివారం అనంతపురంలో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో పలువురు విలేకర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విడుదలైన జీఓలోని అంశాలపై వారు చర్చించారు. ఈ జీఓ పాత్రికేయులకు ఎలాంటి లబ్ది చేకూర్చేస్థితిలో లేదని, ఎన్నికల సమయంలో విలేకర్లను మభ్యపెట్టేందుకే ఈ జీఓను విడుదల చేశారని వారు ఆరోపించారు. జీఓలోని నిబంధనలను బట్టి చూస్తే 95 శాతం మంది జర్నలిస్టులకు ఇంటి పట్టాలు అందేస్థితిలో లేవన్నారు. బూటకమైన ఈ జీఓపై రాష్ట్రంలోని గుర్తింపుపొందిన జర్నలిస్టు యూనియన్లు స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఈ జీఓ ద్వారా ఏ ఒక్క జర్నలిస్టుకూ లాభంలేదని తెలిసినా ఎందుకు మాట్లాడలేదని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం వద్ద జర్నలిస్టుల హక్కులను తాకట్టుపెట్టినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ నాయకులు తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పాటుపడుతున్నారని యూనియన్‌లోని సభ్యుల సమస్యలను గాలికి వదిలేశారని వారు వాపోయారు. అక్రిడిటేషన్ల మంజూరు సందర్భంగా యూనియన్ నాయకుల అంతర్యం ఏమిటో అందరికీ అర్థం అయ్యిందన్నారు. పనిచేసే ప్రతి జర్నలిస్టుకూ ఇంటి పట్టా అందేలా చూసేందుకు ఉద్యమస్ఫూర్తితో పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు. 535 జీఓను రద్దు చేసి అనుకూలమైన జీఓ తీసుకరావాలని, లేకపోతే జీఓను పక్కనపెట్టి పనిచేసే జర్నలిస్టులకు అందరికీ ఇంటిపట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకోసం జర్నలిస్టు నివేశన స్థలాల సాధన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జీఓకు వ్యతిరేకంగా ప్రశ్నిస్తున్న మొదటి కమిటీ రాష్ట్రంలో ఇదే కావడం గమనార్హమన్నారు. తమ కమిటీతో కలిసివచ్చే జర్నలిస్టులతో కలిసి పోరాటం చేస్తామన్నారు.

ఇంటి నివేశన స్థలాల సాధన కమిటీ

జర్నలిస్టు నివేశన స్థలాల సాధన కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బాబ్‌జాన్, ఉపాధ్యక్షులుగా రామ్మూర్తి, కెవి శివ, కె.బావిశెట్టి, ప్రధాన కార్యదర్శిగా నాగేంద్రరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా సంజీవరెడ్డి, జయరామిరెడ్డి, కుమార్, ట్రెజరర్‌గా ఉపేంద్ర, సభ్యులుగా మల్లికార్జున, బికారి, రామకృష్ణారెడ్డి, పి.ఆంజేయులు, జాకబ్, తాడిమర్రి వెంకటేష్, గుత్తి వెంకటేష్, రమేష్‌లను ఎన్నుకున్నారు.

జిల్లా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులుగా జెపికె రాము

నూతన అధ్యక్షుడు జె.పి.కె.రామును సత్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

పుట్టపర్తిటౌన్, నవంబర్ 19, ప్రభాతవార్త

జిల్లా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షునిగా హిందూపురంకు చెందిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ జె.పి.కె.రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలోని వాసవి భవన్‌లో ఆర్యవైశ్యల జిల్లా సమావేశం జరిగింది. ఎన్నికల అధికారులుగా ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు కలవల రాంకుమార్, రాష్ట్ర మహాసభ రాజకీయ విభాగం అధ్యక్షులు కోటా సత్యనారాయణ, మాజీ జిల్లా అధ్యక్షుడు వంగదారి వెంకటేష్‌లు వ్యవహరించారు. ఆర్యవైశ్యులు ఎన్నికలలో ఎవరైనా పోటీ చేయవచ్చని ప్రకటించారు. అయితే నూతన జిల్లాలో పోటీ వద్దని సమిష్టిగా ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించినందున రాము ఏకగ్రీవ ఎన్నిక సులభమైందన్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన అధ్యక్షుడిన ఘనంగా ఆర్యవైశ్యులు సన్మానించారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు మనోజ్ కుమార్, వరప్రసాద్, బైసాని రాంప్రసాద్, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, పోలేపల్లి ప్రశాంత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రహదారులన్నీ గుంతలమయమే

గుంతలమయమైన రహదారిని చూపుతున్న తెదేపా నాయకులు

**ప

03ATP19_03ATP19.qxd 19-11-2023 PM 11:14 Page 1

టిడిపి బలోపేతానికి అధినేత చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా శ్రమించిన వడ్డెర్లు - అనంత టిడిపి నగర బిసి సెల్ అధ్యక్షులు సిమెంట్ పోలన్న

అనంతపురం అర్బన్, నవంబర్ 19 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ అభివృద్ధి లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, యువనేతజాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు ఆదేశాలతో కృషి చేస్తున్న వడ్డెర్లను కేవలం ఒక నాయకుని స్వార్థం కోసం అణగదొక్కాలను కోవడం ఏమిటని, తెలుగుదేశంపార్టీ అభివృద్ధి తమ అభివృ ద్ధిగా భావించిన వడ్డెర్లు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అనేక కార్యక్రమాలను నిర్వహించిన విషయాన్ని విస్మరించి కొందరు వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గపు చర్య అని తెలుగుదేశంపార్టీ అనంతపురం నగర బిసి సెల్ అధ్యక్షులు సిమెంట్ పోలన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల జనాభా ఉన్న వడ్డెర్లకు అనాదిగా రాజకీయ అణిచివేతకు గురి అవుతున్న తరుణంలో ప్రధాన రాజకీయ పార్టీలు సైతం 2024 సార్వత్రిక ఎన్నికల్లో వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పించకపోతే వడ్డెర్లు పార్టీలకు ఏదురొడ్డి స్వాతంత్రాంగనైనా చట్టసభల్లో రాజకీయ రంగ ప్రవేశం చేయాలని వడ్డెర విద్యా వంతులు, మేధావులు, కరువలు రచయితలు, వారివారి మేదస్సును ఉపయోగించి వడ్డెర్లను చైతన్య పరుస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ వివిధ సర్వేలు చేయించి 2024 సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఎంపి స్థానాలు, 3 అసెంబ్లీ స్తానాలు కేటాయించే విధంగా నిర్ణయించామన్నారు.

సిమెంట్ పోలన్న

కెజిబివి విద్యార్థులను సొంత బిడ్డలుగా చూసుకోండి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

నగర శివారు వడియం పేట వద్ద ఉ న్న వైవి శివారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో కెజిబివి నూతన ఉద్యోగులకు జరుగుతున్న పరిచయ ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం జరుగుతోంది. అందులో ఎస్‌పిడి ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం డిన్నర్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆరుబయట సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. డిస్‌ప్లే బోర్డు ఏర్పాటు చేసి ట్రైనింగ్‌లో తయారు చేసనిన మెటీరియల్స్‌ను ప్రదర్శించారు. ఈసందర్భంగా డిఇఒ నాగరాజు, ఏపిసి వరప్రసాదరావు మాట్లాడుతూ.. పిల్లలందరికీ మంచి విద్య అందించాలన్నారు. పిల్లల్లో సూ ప్రీతిని నింపాలన్నారు. కెజిబివిలలో చదివే పిల్లలందరూ అనాధలు, తల్లి గానీ తండ్రి కానీ లేని వారు, పేద పిల్లలు ఉంటారని, కాబట్టి స్వంత పిల్లల్లా చూసుకోవాలన్నారు. జాయింట్ డైరెక్టర్ గీత మాట్లాడుతూ.. డ్రాప్ ఔట్ లేకుండా చూడాలన్నారు. కెజిబివిలో చదువుతున్న పిల్లలు ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలన్నారు. 100 శాతం ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు, క్యాంప్‌ఫైర్ నిర్వహజంచారు. రాత్రి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కెజిబివి స్టేట్ జాయింట్ డైరెక్టర్ గీత, రాష్ట్ర పరిశీలకులు ఇస్మాయిల్, జిసిడిఓ మహేశ్వరితోపాటు స మగ్ర శిక్ష అధికారులు, కెఆర్ పిలు పాల్గొన్నారు.

మెటీరియల్స్‌ను పరిశీలిస్తున్న అధికారులు

దినదిన అభివృద్ధి చెందుతున్న కూడేరు వ్యవసాయ సహకార సంఘం

కూడేరు, నవంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కూడేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దినదినాభివృద్ధి చెందుతూ రైతన్నలకు మెరుగైన సేవలు అందిస్తోంది. అఖిల భారత సహకార 70వ వారోత్సవాలలో భాగంగా ఆదివారం కూడేరు ప్రాథ మిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో 70వ అఖిల భారత సహకార వార్షికోత్సవాలు వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు కొర్రకోడు వడ్డే గంగాధర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి సబ్ డివిజనల్ ఆఫీసర్ బాలగంగాధర్, కోపరేటివ్ ట్రైనింగ్ సెంటర్ లెక్చరర్ శ్రీనివాసులు, ఎడిసిసి బ్యాంక్ తరపున ముకుంద, సింగిల్ విండో సహకార సంఘం సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు వడ్డే గంగాధర్ మాట్లాడుతూ.. ఉరవ కొండ నియోజకవర్గం మ ఆజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సంపూర్ణ సహకారాలతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధిబాటలో నడుస్తోందన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న వ్యవసాయ సహకార సంఘం నేతలు

మాట్లాడుతున్న సహకార సంఘం నాయకులు

కో ఆపరేటీవ్ సెంట్రల్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం - ఏడిసిసి బ్యాంకుచైర్‌పర్సన్ ఎం.లిఖిత

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎం.లిఖిత

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

కో ఆపరేటీవ్ సెం ట్రల్ బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కా రా నికి కట్టుబడి వున్నామని వాటి ని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఏడిసిసి బ్యాంకు చైర్మన్ ఎం. లిఖిత పేర్కొన్నారు. ఆదివా రం బ్యాంకు ప్రధాన కార్యాల యంలో అనంతపురం నగర సెంట్రల్ బ్యా ంకు ఉద్యోగుల సంఘం ఎన్ని క జరిగింది. ఈ ఎన్నికకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నామని వీలైనంత త్వరగా వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ ఎన్నికకు రాష్ట్ర కమిటీ సభ్యులైన రవికుమార్, నారాయణరెడ్డి, రామారావు హాజరయ్యారు. సమావేశంలో ఉద్యోగుల సమ స్యలను చర్చించారు. అనంతరం అనంతపురం సంఘం ప్రెసిడెంట్‌గా సుజా త, కార్యదర్శిగా సోమశేఖర్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి బ్యాంకు అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

వడ్డే మల్లెల విజయలక్ష్మికి నివాళులు

అనంతపురం అర్బన్, నవంబర్ 19 ప్రభాతవార్త

వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి వడ్డెర మల్లెల విజయలక్ష్మి ఆకస్మిక మరణంతో ఆదివారం ఆమె చిత్రపటానికి అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర కార్పోరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ల మురళీ మాట్లా డుతూ.. టిడిపి మహిళ అధికార ప్రతినిధిగా, వడ్డెర సంఘ రాష్ట్ర అధ్యక్షు రాలుగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. అకస్మాత్తుగా ఆమె మరణం వడ్డెర సంఘానికి తీరని లోటన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళ అధి కార ప్రతినిధిగా ఆమె పార్టీకి ఎనలేని సేవలందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోతుల లక్ష్మినరసింహులు, కుంచపు వెంకటేష్, ముక్తియార్, జెయం బాషా, తెలుగు మహిళలు స్వప్న, విజయ్ శ్రీరెడ్డి, హసీనా, జానకీ, కృష్ణవేణి, తలవాయి మహేశ్వరి, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

వలంటీర్లకు బయోమెట్రీక్ పరికరాలు పంపిణీ

- సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,కార్యదర్శి హిదయతుల్లా.

అనంతపురం రూరల్, నవంబర్ 19 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలోని ప్రజలందరికి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సకాలంలో అందించే విధంగా కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా తెలిపారు.ఈ సందర్భంగా కార్యదర్శి హిదయతుల్లా మాట్లాడుతూ పంచాయితీలోని సచివాలయం1 అండ్ 2 పరిధిలోని గ్రామ వలంటర్లీతో సమావేశం నిర్వహించి వారికి బయోమెట్రీక్ పరికరాలు సరిగా పనిచేయక వారి పరిధిలోని కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఇబ్బందులు పడుతున్నట్లు నా దృష్టికి తీసుకరావడంతో వలంటర్లీకు నూతన బయోమెట్రీక్ పరికరాలు అందించడం జరిగిందన్నారు.

వలంటీర్లకు బయోమెట్రీక్ పరికరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ఎమ్మెల్యే,ఎంపిడిఓ,కార్యదర్శికి కృతజ్ఞతాలు తెలిపిన సర్పంచ్,గ్రామ ప్రజలు

అనంతపురం రూరల్,నవంబర్ 19ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కా మారుపల్లి పంచాయితీలోని ట్రాన్స్ ఫార్మర్ సమస్య ఏర్పాడి ప్రజలు తాగునీటీ సమస్యతో ఇ బ్బందులు పడుతుండంతో ఈ విషయంను స్థానిక సర్పంచ్ మూ లి లక్ష్మికళ లోక్‌నాథ్‌రెడ్డి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి దృష్టికి తీసుకపోవడంతో ఆయన ఎంపిడిఓ వై.పుల్లయ్య, కార్యదర్శి హిదయతుల ్లకు వెంటనే కామారుపల్లిలో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఎలాంటీ తాగునీటీ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఆయన ఆదేశాలకు అధికారులు వెంటనే స్పం దించి కామారుపల్లి గ్రామంలో నూతన ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేసి గ్రా మ ప్రజలకు తాగునీటీ సమస్య తలేత్తకుండా చర్యలు తీసుకోవడంతో గ్రా మ సర్పంచ్ మూలి లక్ష్మికళ లోక్‌నాథ్‌రెడ్డి,గ్రామ ప్రజలు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి,ఎంపిడిఓ వై.పుల్లయ్యకు,కార్యదర్శి హిదయతుల్లాకు కృతజ్ఞతాలు తెలియజేశారు.

నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

రూ.35 లక్షలు విలువైన గంజాయి పట్టివేత

స్వాధీనపరుచుకున్న గంజాయి సరుకును పోలీసు సిబ్బందితో మీడియాకు చూపుతున్న జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు

బళ్లారి, నవంబర్19, ప్రభాతవార్త; అక్రమంగా గంజాయిని సేకరించి నిల్వ ఉంచుకున్న గంజాయి సరుకును జిల్లా సైబర్, మాదకద్రవ్యాల క్రైమ్ పోలీసులు వారి ఇళ్లపై దాడులు చేసి సుమారు రూ.35.64 లక్షలు విలువైన 35 కేజీల 640 గ్రాముల గంజాయిని స్వాధీన పరుచుకున్నారు. తమకు అందిన సమాచారం మేరకు మెరుపుదాడి జరిపిన పోలీసులు మిల్లర్‌పేట పోలీస్‌క్వార్టర్స్ వెనక ప్రాంతంలో ఖాజాహుసేన్ ఇంటిపై దాడి జరిపి ఇంట్లో అక్రమంగా గంజాయిని నిల్వ చేసి విక్రయిస్తున్న జాఫర్ అలియాస్ జాఫర్‌సాదిక్(35), ఖాజాహుసేన్(71)లను అరెస్టు చేసి వారి నుంచి గంజాయి బస్తాలను స్వాధీనం చేసుకున్నట్లు, దీనికి సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు నేతృత్వంలో డీసీఆర్‌బీ పోలీసు విభాగం డీయస్పీ సన్నతిమ్మప్పయ్య వడియార్‌ల నేతృత్వంలో సైబర్ క్రైమ్ విభాగం ఇన్‌స్పెక్టర్ రమాకాంత్, ఎస్ఐ వలీబాషా, సిబ్బంది తిప్పేరుద్ర, సురేష్, మమత, హనుమంతరెడ్డి, రేష్మ, కె.యెల్లేసి, వెంకటేష్, మంజునాథ్ తదితరులు ఈ దాడిలో పాల్గొన్నట్లు ఎస్పీ తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో కీలక పాత్ర పోషిస్తున్న ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు

అనంతపురం రూరల్, నవంబర్ 19 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తీసుకవచ్చి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాం పులో అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలోని సచివాలయం3 పరిధీలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు అధికా రులు నిర్వహించారు. ఈ క్యాం పులో ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తు క్యాంపుకు వచ్చే ప్రజలకు బిపి,షుగరు టెస్టింగులు చేస్తు చేస్తు బిజీ బిజీగా విధులు నిర్వహించడంతో క్యాంపులో మిగతా కార్యక్రమాలు త్వరగా ముందుకు సాగుతున్నాయని క్యాంపుకు వచ్చే ప్రజలు తెలియజేశారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు.

నందీశ్వరుని విగ్రహప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి, కుమారుడు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 19 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నా నది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వర స్వా మి ఆలయం వద్ద ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన నందీశ్వరుని విగ్రహప్ర తిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి కేతిరెడ్డి రమాదేవి, కుమారుడు కేతిరెడ్డి హర్షవర్ధ న్‌రెడ్డి కుటుంబసమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో శ్రీబుగ్గరామలింగేశ్వర స్వా మి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అదేవిధంగా నందీశ్వరుని విగ్రహాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు.

నందీశ్వరుని విగ్రహం వద్ద కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

ఆర్థిక సాయం అందచేసిన ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 19 ప్రభాతవార్త

గన్నెవారిపల్లికాలనీ బుడగజంగాల కాలనీలో వుండే రాజు అనే యువకునికి వైద్యఖర్చుల నిమిత్తం ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి సేవా ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందచేశారు. రాజుకు బైకు ప్రమాదంలో ఒక కాలు పూర్తిగా కోల్పోయింది. రాజుకు తల్లిదండ్రులు లేకపోవడంతో పెద్దమ్మ అయిన సుంకమ్మ వద్ద వుంటూ గ్యాస్ పొయ్యిలు, మిక్సీలు మరమ్మతులు చేస్తూ జీవనం సాగించేవాడు. అతని వైద్య ఖర్చుల నిమిత్తం డబ్బులు లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి తన సేవా ట్రస్ట్ ద్వారా 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్య క్రమంలో మావలి, బిసి బిసిబి రాజా, రామలింగం, పెద్దిరాజు, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందచేస్తున్న ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి

శ్రీఎర్రితాతస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి

తాడిపత్రిరూరల్, నవంబర్ 19 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీఎర్రితాతస్వామిని ఆదివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి కేతిరెడ్డి రమాదేవి దర్శించుకున్నారు. ఆలయంలో నూతనంగా ప్రతిష్ఠిస్తున్న పరమేశ్వరుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు.

శ్రీఎర్రితాతస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సతీమణి రమాదేవి

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

కదిరి టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 106వ జయంతి వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎఎస్. షానవాజ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె దేశానికి చేసి న సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమ లో పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇందాదుల్లా ఖాన్, డిసిసి ఉపాధ్యక్షులు అనిర్‌సాబ్, నాయకులు అక్ర మ్, పవన్, అష్రఫ్, బాబా, మై నార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పట్ర కులస్తులకు చట్ట సభల్లో ప్రాధాన్యత కల్పించాలి

కదిరి, నవంబర్ 19 ప్రభాతవార్త

పట్ర కులస్తులకు చట్ట సభల్లో ప్రాధాన్యత కల్పించి ఎస్టీ జాబితాలో చేర్చాలని పట్ర సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఎన్జీఓ హోంలో ఆంధ్రప్రదేశ్ పట్రకుల సంక్షేమ సంఘం రాష్ట్ర నూతన కమిటీ పరిచయ వేదిక సమావేశాన్ని పట్ర సంఘం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ.. పట్ర కులానికి ప్రత్యేక కార్పోరేషన్ కావాలని, బిసి నుంచి ఎస్టీ జాబితాలో చేర్చాలని స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పట్ర కులానికి ప్రత్యేక ఉద్యోగాలు కల్పించాలన్న నినాదంతో పని చేస్తామన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతోపాటు పట్ర కుల నాయకులు పెద్ద ఎత్తున సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న పట్ర సంఘం నాయకులు

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 19, ప్రభాతవార్త : 56వ జాతీయ గ్రంథా లయ వారోత్సవాల్లో భాగం గా మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాగాంధీ 106వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంది రాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు. అనంతరం ఆయన మాట్లా డుతూ... భారత దేశ తొలి మహి ళా ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో అనేక సంస్కరణలు తీసుకు వచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారాన్నారు. గరీబ్ హటావో అన్న నినాదంతో పేదరిక నిర్మూలనకు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన తొలి ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు. ఈ కార్ య్రమంలో చిన్నారులు, పాఠకులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న లైబ్రేరియన్

అనారోగ్యంతో వార్డన్ మృతి

ఓబుళదేవరచెరువు, నవంబర్ 19, ప్రభాతవార్త : మండల పరిధిలోని మిట్టపల్లి బిసి సంక్షేమ వసతి గృహ అధికారి శంకర్(45) ఆదివారం సాయం త్రం అనారోగ్యంతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడు శంకర్ బత్తలపల్లి ఆర్డీటి అసు పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడ ్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమా రుడు ఉన్నారు. వార్డన్ శంకర్ మృతికి బిసి వెల్ఫేర్ ఆఫీసర్లు ఆంజనేయులు, భాష సిబ్బంది శ్రీరాములు, లక్ష్మీనాయక్ తదితరులు నివాళులు అర్ప ించి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

శంకర్(ఫైల్ ఫోటో)

పలు వేడుకలకు హాజరైన జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని సత్యసాయి కళ్యాణమండపం, అదేవిధంగా ఆంధ్రనాంచారమ్మ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన శుభకార్యాలకు తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వ దించి వారికి శుభాకాంక్షలు తెలియ చేశారు. అనంతరం పెద్దవడు గూరు మండలం కోనా పురం గ్రామంలో జరిగిన కేశఖండన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు, కార్ యకర్తలు వున్నారు.

వధూవరులతో జె.సి అశ్మిత్‌రెడ్డి

నందీశ్వరుని విగ్రహప్రతిష్ఠకు హాజరైన జె.సి

నందీశ్వరుని విగ్రహం వద్ద జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 19 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నా నది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వ రస్వా మి ఆలయం వద్ద ఆది వారం నూతనంగా ఏర్పాటు చేసిన నందీశ్వరుని విగ్రహప్ర తిష్ఠ కార్యక్రమానికి మున్సి పల్‌చై ర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నందీశ్వరుని విగ్రహాన్ని దర్శించు కుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు ఆయనను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందచేశారు.

శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో కార్తీకవనభోజనం మహోత్సవ పూజ

బళ్లారి, నవంబర్19, ప్రభాతవార్త; నగరంలోని రామేశ్వరినగర్‌లో వెలి సిన శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో ఆదివారంనాడు కార్తీకమాసాన్ని పురస్క రించి వనభోజనం మహోత్సవ విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 8;30 గంటల నుంచి 56 నైవేద్యాలు, రంగోలితో దేవాలయాన్ని అలంకరణ చేశారు. 10 గంటల నుంచి శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణం జరగగా, 11 గంటల నుంచి 11;30 గంటల వరకు గోమాత ్పూజతో పాటు గోమాతకు బెల్లం, మేత, పొట్టును ఆహారంగా అందించారు. 11;30 గంటల నుంచి మూలవిరాట్ స్వామి విగ్రహానికి అర్చన, హారతితో పాటు విశేష అలంకరణ జరగగా, వందలాది మంది భక్తులు హాజరై శ్రీవారి దర్శనం పొందారు. కార్తీకమాసంలో తమ దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వ రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించినట్లు దేవస్థానం ట్రస్టు సభ్యులు తెలిపారు. అనంతరం భక్తాదులకు మహాప్రసాదం వితరణ జరిగింది.

రామేశ్వరినగర్ లోని దేవస్థానంలో కార్తీక వనభోజనం మహోత్సవ పూజ నిర్వహించినప్పటి దృశ్యం

CHANGE OF NAME

SATHYA PRAKASH SHARAB (old name) S/o BRAHMACHARI SHARAB # 18-126, Rajaji street, Old town, Anantapur, A.P. 515001 changing my name from SATHYA PRAKASH SHARAB (old name) to **SATYA PRAKASH SHARAB** (New Name). Hence forth, I am being called as **SATYA PRAKASH SHARAB** for all transactions.

CHANGE OF NAME

I,HINDUPUR ASMI ZOHARA KHAN (OLD NAME) D/O HINDUPUR ELIAS KHAN ,H.NO-1-4-19,P K D ROAD,HINDUPUR,S.S DT. CHANGING MY NAME FROM HINDUPUR ASMI ZOHARA KHAN TO **HINDUPUR ASMI ZOHRA KHAN** (NEW NAME), HENCEFORTH I AM BEING CALLED AS **HINDUPUR ASMI ZOHRA KHAN** (NEW NAME) FOR ALL PURPOSES.

ఇద్దరు దొంగలు అరెస్ట్ - 6 తులాల బంగారం స్వాధీనం

దొంగలను చూపుతున్న ఎస్ఐ

యాడికి, నవంబర్ 19 ప్రభాతవార్త

వివిధ గ్రామాల్లోని ఇళ్లలో దొంగతనాలు చేసిన ఇరువురు దొంగలను ఆదివారం ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తన సిబ్బంది తో కలిసి అరెస్ట్ చేశారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ మాట్లా డుతూ యాడికి చె ందిన జోగి రాజకుళ్లాయప్ప, అనంతపురం పట్టణానికి చెందిన ఇబ్రహీంలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 6 తులాల బంగారం, 30 తులాల వెండి పట్టీలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. దొంగలను పట్టుకో వడం లో ఎఎస్ఐ వెంకటేష్, రామాంజినేయులు, పోలీసులు గంగచంద్ర, పవన్ కుమార్‌రెడ్డి, భూపతిరాజులు కీలకపాత్ర పోషించినట్లు ఎస్ఐ తెలిపారు.

సిద్దిబాషవలి దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే సతీమణి రమాదేవి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని అశోక్‌పిల్లర్ వద్ద వున్న హజరత్ సయ్యద్ సిద్దిబాషవలి దర్గాను ఆదివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారె డ్డి సతీమణి కేతిరెడ్డి రమాదేవి సందర్శించారు. ఈ సందర్భ ంగా ఆమె దర్గాలో ప్రత్యేక ప్రార్థ నలు చేశారు.

దర్గాలో ప్రార్థనలు చేస్తున్న కేతిరెడ్డి రమాదేవి

చిన్నారులను అన్ని విధాలుగా బాగా చూసుకోండి

- బాలసదనం, శిశుకేర్ చిన్నారులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 14 నుంచి 20వ తేది వరకు బాలల హక్కుల ప్రోత్సవాలులో భాగంగా ఐసిడిఎస్ పిడి డా.బిఎన్.శ్రీదేవి ఆధ్వర్యంలో బాలల సంరక్షణ విభాగం వారు ఆదివారం నగరంలోని బాలసదనం, శజశు గృహంలో చిన్నా రులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గౌతమి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో ముచ్చటించడం జరిగింది. దత్తత ప్రక్రియ అమలు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇక్కడ జరుగు తున్నటువంటి కార్యకలాపాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. చివరగా బాలస దనం ఆవరణలో మొక్కలను నాటి పాటల పోటీలలో గెలుపొంది నటువంటి చిన్నారులకు బహుమతులను, మిఠాయిలను అందజేయడం జరిగింది. ప్లిలలకు చదువు, ఆరోగ్యం, వ్యక్తిగత భద్రత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలి యజేశారు. ఈ అంశాలలో ఎటువంటి అవసరం ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని అక్కడ పని చేస్తున్న సిబ్బందికి సూచించారు. ఐసిడిఎస్ పిడి బాలసదనముకు చెందిన ముగ్గురు చిన్నారులకు సంబంధించి ఆధార్ నమో దు అంశమును కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. కలెక్టర్ స్పందించి సంబంధిత పిల్లల వివరాలను కలెక్టర్ ఆఫీసుకు పంపించాలని ఆదేశించారు.

చిన్నారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.గౌతమి

మొక్కలు నాటి నీరు పోస్తున్న కలెక్టర్ ఎస్.గౌతమి

ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డిసిపిఓ వెంకటేశ్వరి, ప్రొటెక్షన్ ఆఫీసర్ నాన్ ఇన్స్టిట్యూషనల్ కేర్, చంద్రకళ, ఎల్‌సిపిఓ సంధ్య రాణి, శిశు గృహ మేనేజర్ దీప్తి, బాలసదనం సూపరింటెండెంట్ నేతాజీ, డిహెచ్ఎల్ కోఆర్డినేటర్ కృష్ణమాచారి, నాగలక్ష్మి, సంధ , రాజేష్, కుమార్ వెంకట్‌కుమార్ వసంత లక్ష్మి, ఆనంద్ సురేష్, సుహాసిని, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం

- పామిడి రూపురేఖలను మార్చబోతున్నాం - గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, నవంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తూ అన్నివర్గాల ప్రజలకు ఆర్థిక చేయూతనందించి వారి అభ్యున్నతికి పాటుపడుతున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతు ందని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిదిలోని టిడ్కో గృహాల వద్ద దాదాపు రూ.30 లక్షల నిధులను నిర్మించనున్న 33-11 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఆదివారం గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నామని ప్రత్యేకించి పామిడిలో ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు జరుగుతున్నాయని మరింత అభివృద్ధి సాధించటానికి ప్రభుత్వంతో చర్చించి రూ.5 కోట్లు నిధులను మంజూరు చేయంచామని తెలిపారు. నాలుగు ప్రాంతాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు నాలుగు ఫీడర్లతో 33- 11 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ చేయటం జరిగిందని త్వరలోనే పట్టణ రూపరేఖలను మార్చబో తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ పథకాలతో ప్రజ లంతా సుభిక్షింగా ఉన్నార న్నారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముదుకెళ్తూ సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్న జగన్మోహన్‌రెడ్డి మరో 30 ఏళ్ళు ముఖ్యమం త్రిగా కొనసాగాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆకాక్షించారు. అంతకు ముందు వికలాంగులు ఎమ్మెల్యే వై.వెంట్రామిరెడ్డికి వైసీపీ శ్రేణులు ఘనస్వాగతం పలుకుతూ ఆయనను సన్మాని ంచారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధు సూదన్‌రెడ్డి, ఏపిసిపిడిసిఎల్ ఏడి సాయికృష్ణ, డిఈ రాజశేఖర్, ఏఈ మధుసూదన్, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, వైసీపీ ఇన్‌చార్జ్ జానకి రామిరెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, చుక్కలూరు దిలీప్‌రెడ్డి, అనుంపల్లి సూరి తదితరులు పాల్గొన్నారు.

విధ్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

.ఎమ్మెల్యే వైవీఆర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కాలవకు ఏడు కేసుల్లో పోలీసులు నోటీసులు

రాయదుర్గం, నవంబర్ 19 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఆందోళనలపై నమోదైన కేసుల్లో ఆ పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులకు ఆదివారం పోలీసులు నోటీసులు అందించారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానికంగా చేసిన ఆందోళనలపై ఏకంగా ఆరు కేసులు నమోదయ్యాయి. అంతకు ముందు రాయదుర్గం ప్రభుత్వాసుపత్రి ఎదురుగా జరిగిన నిరసన సమయంలో మరో కేసు పెట్టారు. వీటన్నిం టిలోనూ కాలవ శ్రీనివాసులును మొదట ముద్దాయిగా చేర్చారు. మొత్తం ఏడు కేసులకు సంబందించి రాయదుర్గం పోలీసులు పట్టణంలోని కాలవ నివాసంలో ఆయనకు నోటీసులు ఇచ్చారు. సదరఉ కేసుల్లో విచారణకు ఎప్పుడు పిలిచినా హాజరు కావాలని, లేని పక్షంలో చట్టరిత్యా చర్యలు ఉంటాయని నోటీసుల్లో పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం తనను కావాలనే కేసుల పేరుతో వేధిస్తోందని కాలవ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో శాంతి యుతంగా నిరసన తెలిపే హక్కును కూడా పాలకులు హరిస్తున్నారన్నారు. తానెప్పుడూ చట్టవ్యతిరేకంగా వ్యవహరించకపోయినా వరుస కేసులతో ప్రభుత్వం తనను మానసికంగా వేధింపులకు గురిచేస్తోందన్నారు. తనతో పాటు నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులపై అనేక కేసులు పెట్టారన్నారు. ఈ కేసుల బూచి చూపి తమను ఎన్నికల సమయంలో ఇబ్బంది పెట్టడానికే చీటికి మాటికి కేసుల్లో ఇరికిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగున్నరేళ్లలో ప దిహేనుకు పైగా కేసులు తనపై నమోదు చేశారన్నారు. తనను ఒక చట్టవ్యతిరేక శక్తిగా చూపాలని జగన్ ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేస్తోందన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఒత్తిడి, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశా లతోనే తనపై ఇష్టానుసారంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఎన్ని కేసులు నమోదు చేసినా ప్రజల పక్షాన తమ పోరాటాన్ని ఆపే ప్రసక్తేలేదని కాలవ స్పష్టం చేశారు.

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులకు పోలీసులు నోటీసులు ఇస్తున్న దృశ్యం.

రహదారులపై కాపు అవినీతి గోతులు

బొమ్మనహాళ్, నవంబర్ 19 ప్రభాతవార్త:

నాగరికతకు చిహ్నాలుగా ఉండాల్సిన రహదారులు జగన్ పాలనలో చిద్రమై గుంతల మయంగా దర్శనమిస్తున్నాయని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. ఆదివారం ఉదయం ఆయన టిడిపి-జనసేన నాయకులతో కలిసి కణేకల్లు మండలంలోని గుంతల మయమైన కొత్తపల్లి-కణేకల్లు రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు నిలిచిన కొత్తపల్లి రహదారిలో నాట్లు వేసుకో వచ్చని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యే కాపు వేదావతి హగరి నుండి రాత్రింబవళ్లు పెద్ద పెద్ద టిప్పర్లలో ఆక్రమంగా ఇసుకను తరలించడం వల్లే కొత్తపల్లి రోడ్డు ఈ దుస్థితికి చేరుకొనిందన్నారు. గుంతలమైన రోడ్లు కాపు రామచంద్రారెడ్డి అవినీ తికి ఆనవాళ్లుగా దర్శనమిస్తున్నాయని విమర్శించారు. వైసీపీ పాలకులు కొత్తరోడ్లు నిర్మించకున్నా పర్లేదుగానీ, ఉన్న రోడ్లను పాడు చేయకూడదనే భావనలో ప్రజలు ఉన్నారన్నారు. రోడ్లపై పెద్ద పెద్ద టిప్పర్లను తిప్పరాదని పలుమార్లు ప్రజలు ఆందోళనలఉ చేసినా ఎమ్మెల్యే కాపు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఒక వైపు నిర్వహణ లోపం మరో వైపు వైసీపీ ధన దాహం, నాయకుల స్వార్థం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయన్నారు. తెలుగుదేశం పాలనలో పంచాయితీ రాజ్ ద్వారా రోడ్లకు రూ.134కోట్లు ఖర్చు చేశామన్నారు. అలాగే ఆర్ అం డ్‌బి రహదారులకు రూ.225 కోట్లు ఖర్చు పెట్టామని తెలిపారు. టిడిపి ప్రభుత్వం రహదార్లను బాగుచేస్తే, ఎమ్మెల్యే కాపు తన స్వార్థం కోసం రోడ్లన్నీ గుంతల మయంగా మూరుస్తున్నాడని ఆయన ఆరోపించారు. అనంతరం జనసేన రాయదుర్గం నియోజక వర్గ కన్వీనర్ కరేగౌడ మంజునాథ మాట్లాడుతూ టిడిపి-జనసేన నాయకులు రాష్ట్రంలో అధ్వాన్నంగా మారిన రోడ్లపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నాలుగున్నరేళ్లలో రోడ్లను బాగుచే యాలన్న ధ్యాసే ప్రభుత్వానికి లేకపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కణేకల్లు మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జీ ఆనంద్‌రాజు, సర్పంచ్ జయ రామ్‌చౌదరి, ఎర్రగుంట వన్నా రెడ్డి, కలేకుర్తి సుదర్శన, నవీన్, మాల్యం అశోక్, శరభనగౌడ్, రామప్ప, జనసేన నాయకులు హర్షవర్ధన్, రంజిత్, బాబు, సీన, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులకు పోలీసులు నోటీసులు ఇస్తున్న దృశ్యం.

రహదారి భద్రతా ప్రమాణాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 19 ప్రభాతవార్త

రహదారి భద్రతా ప్రమాణాలు ప్రతి ఒక్కరూ పాటించాలని అవగాహ నతోనే ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో వున్న కెఎస్ఆర్ కళాశాల వద్ద ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత, రోడ్డు సేఫ్టీపై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బైకు ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ అవగాహనంతో వుండాలని, రోడ్డు సేఫ్టీలో పాటించాల్సిన నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. మొబైల్ మాట్లాడుతూ వాహనాలు పడపడం, మద్యం సేవించి డ్రైవ్‌చేయ డం, అధిక వేగంతో వెళ్లడం, చిన్నపిల్లలకు టూవీలర్ ఇవ్వడం వాంటివి చేయరాదన్నారు. మోట ర్‌సైకిల్‌పై వెళ్లేటప్పుడు తప్ప నిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కారు ఇతర వాహనాల్లో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ తప్పని సరిగా ఉపయోగించాలన్నారు. ప్రతి ఒక్కరు వారి కుటుంబానికి దృష్టిలో వుంచుకుని వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరు సురక్షితంగా బయటకు వెళ్లి తిరిగి వచ్చేలా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య, ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డిటిసి వీర్రాజు, ఇన్నర్ వీర్ క్లబ్ అధ్యక్షులు పద్మ, సెక్రటరీ లక్ష్మీ, మెంబర్లు శ్యామల, శ్రీవల్లి, కృష్ణమ్మ, శాంతి, శారద, జయంతి, రోటరీ పాఠశాల, మెడికల్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, వాసవిక్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యం

మూర్ఛ వ్యాధి శిభిరం (ఫిట్స్ క్యాంపు) ఏర్పాటు

అనంతపురం అర్బన్, నవంబర్ 19 ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జెవివి కార్యాలయంలో ఆదివారం ప్రముఖ న్యూరాలజీ స్పెషలిస్ట్ శివన్నారాయన (విజయవాడ) సారథ్యంలో మూర్ఛ వ్యాధి శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ రామకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజు ఏర్పాటు చేసిన శిభిరానికి అనం తపురం నగరం నుండే కాక ఇతర ప్రాంతాల నుంచి మొత్తం 130 మంది దాకా మూర్ఛ వ్యాధి రోగులు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఫ్రీగా వైద్యం చేసి అతి తక్కువ ధరకు మందులు ఇవ్వడం జరిగిం దన్నారు. ఇదే బయట చూయించుకొంటె 3 నుంచి 5వేలు వరకు ఖర్చు అవుతుందని ఇక్కడ కేవలం రెండు వందల నుంచి 8 వందల వరకు మాత్ర మే తీసుకో వడం జరిగిందని ఆది కూడా మందులకు మాత్రమే అన్నారు. ప్రతి రెండో నెలలో మూడవ ఆదివారం ఈ శిభిరాన్ని జెవివి నగర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని రోగులు దీన్ని వినియోగించుకోవాలని వారు త ఎలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికిషోర్, జెవివి నగర నాయ కులు రామిరెడ్డి, వీరరాజు, ప్రసాద్‌రెడ్డి, నూర్ మహ్మద్, మన్సూర్, శివ చరణ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అత్యాధునిక కాథెటరైజేషన్ ల్యాబోరేటరీ ప్రారంభం

పుట్టపర్తిరూరల్ , నవంబర్ 19, ప్రభాతవార్త

వైద్యరంగంలో మానవాళికి ఎనలేని సేవలు అందిస్తున్న శ్రీసత్య సాయి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో కార్డియాలజీ విభాగం నందు 4.2 కోట్లతో విలువైన అత్యాధునిక కేథరైజేషన్ ల్యాబరేటరీని శ్రీసత్యసాయి సెం ట్రల్ ట్రస్ట్ సభ్యులు కె.చక్రవర్తి, నాగనంద, సేవా ంస్థల ఆల్ ఇండియా అధ్యక్షులు నిమిష్‌పాండ్యలతో కాటసి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ ఆదివారం ప్రారంభించారు. క్యాథ్‌ల్యాబ్ అనేది హృదయ సంబంధిత వ్యాధు ల నిర్ధారణకై, చికిత్స చేయడానికి మినిమల్ ఇన్వాసివ్ అడ్వాన్స్‌డ్ కార్డియాక్ ప్రక్రియలను అందించడానికి ఉపయోగించే ఒక ప్రత్యేక సదుఎ ాయం. ఫిలిప్స్ అజూరియన్‌క్యాథ్ ల్యాబ్ అనేది నెక్ట్స్ జెన్ ఇమేజ్ గైడెడ్ ఇంట్యూ టివ్ థెరపీ ప్లాట్ ఫారమ్, ఇదిడైనమిక్ కరోనోరే రోడ్‌మ్యాప్, డిజిటల్ సబ్‌ట్రాక్షన్ యాంజియో గ్రఫి, తగ్గిన రేడియేషన్ డోస్, టేబుల్ సైడ్ వద్ద క్యాథ్ ల్యాబ్ యొక్క పూర్తి నియంత్రణ వంటి ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంది. ఈ లక్షణాలు వ్యవస్థను మరింత సమర్థవంతంగా పని చేస్తాయని, అందువల్ల నిర్ధారణ, చికిత్స సులభతరం అవుతుందని కార్డియాలజీ విబాగం ప్రధాన నిపుణులు డాక్టర్ వి.ఆర్.అయ్యర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ డా.గురుమూర్తి, ఇతర సీనియర్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఎలక్ట్రిల్ వాహనం ప్రారంభం : సత్యసాయి బాబా దర్శనార్థం వచ్చే వృద్ధులు మరియు అంగ వైకల్యం గల భక్తుల సౌకర్యార్థం నూతనంగా బ్యాటరీతో పని చేసేత 12 సీట్ల గోల్ఫ్ కారును శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ ప్రారంభిం చారు. ఆదివారం ప్రశాంతి నిలయం గణేష్ గేట్ వద్ద వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ వాహనం ప్రారంభించడం జరిగింది. ముఖ్యంగా వృద్ధులు, వైద్యపరమైన రుగ్మతలు కలగిన వారికి, వైకల్యాలు ఉన్నవారు ప్రశాంతి నిలయంలో సాఫిగా ప్రయాణించేదుకు ఈ వాహనం ఎంతగానో తోడ్పడనుంది.

అత్యాధునికి క్యాథరైజేషన్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

నూతన క్యాథలైజేషన్ ల్యాబ్ పరికరం

ఎలక్ట్రికల్ వాహనంను ప్రారంభించిస్తున్న ఆర్.జె.రత్నాకర్

ఎలక్ట్రికల్ వాహనం

వెలుగులీనుతున్న ప్రశాంతి నిలయం



విద్యుత్‌దీపాలంకరణలో ప్రశాంతి నిలయం

పుట్టపర్తిరూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త

సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రశాంతి నిలయం రంగురంగుల విద్యుత్‌దీపాలం కరణలతో సర్వాంగత సుందరంగా తీర్చిదిద్దారు. సాయంత్రం 06:00 గంటల నుండి తెల్లవారు జాము వారకు విద్యుత్‌దీప కాంతులతో ప్రశాంతి నిలయం వెలుగు లీనుతోంది. భక్తుల రద్దీకి తగ్గట్టుగా సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఏర్పాట్లు చేసింది. బాబా మహాసమాధితో పాటు యజుర్వేద మం దిరం, సర్వమత సూపం, ట్రస్ట్ కార్యాలయం, సాయికుల్వంత్‌హాలు, శాంతి భవన్ అతిథి గృహం, ప్రధాన వీధి, సత్సంగ్‌హాలు, విద్యుత్ దీపకాం తులతో అలంకరించారు. ఇక ఉత్తర ద్వా రంలోని స్వాగత తోరణాలు, గోపురం, పరిపాలన భవనం, వినాయక ఆలయం, చెట్లు ప్రహారీలకు ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు ప్రత్యేకించి ఆకట్టు కుంటున్నాయి.

ప్రశాంతి నిల యంలో దాదాపు 10 రోజుల పాటు ఈ వెలుగులు విరజిమ్మనున్నా యి. సత్యసాయి మహాసమాధి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఈ అలంకరణలో కనువిందు చేస్తున్నాయి.

జాగృతం చేసి ఆత్మ విశ్వాసం కలిగించేదే సాహిత్యం - ఆచార్య రాచపాళెం

అనంతపురం, నవంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

సాహితీ సేవలో ఇరవై సంవత్సరాలు గడిచిన సందర్భంగా స్పందన అనంత కవుల వేదిక చం.స్పందన 2022 సాహిత్య పురస్కారప్రధాన సభను ఆదివారం స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో నిర్వహించింది. డా.జూపల్లి ప్రేమ్ చంద్ కవిత్వ వేదికపై నిర్వహించిన ఈ పురాస్కార సభకు స్పందన అనంత కవుల వేదిక ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర్ శాస్త్రి అధ్యక్షత వహించి పురస్కారాలను అందజేశారు. కవిత్వం సాహసవంతుని ఆయుధమని, రేపటి కలల సాకార సౌధమని, అణగారిన జాతుల అభ్యున్నతి కేంద్రంగా సమున్నత మానవతా దృష్టితో కవిత్వం రాసిన ఐగుదురు కవులకు ఈ పురస్కారాలను అందజ స్తున్నామని తెలియజేశారు.

డాక్టర్ జూపల్లి ప్రేమ్ చంద్ వేదికపై పురస్కార ప్రధాన సభను జయరపడం ఆనందదాయకమని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆధిపత్యం కింద నలిగిపోయిన అణగారిన ప్రజలను జాగృతం చేసి ఆత్మ విశ్వా సాన్ని కలిగించే అసలైన సాహిత్యమని ఆయన తెలిపారు. చం.స్పందన పురస్కా రం అందుకున్న ఉద్యమ కవి కృపాకర్ మాదిగ మాట్లాడుతూ.. జీవిత పర్యంతం వరకు మన ఉన్నతి కోసం కష్టపడుతూ, పరుల సౌఖ్యం కోసం పాటుపడమని చెప్పడమే తన కవిత్వ లక్షణం అని తెలియ జేశారు. ఒక చైతన్య తరంగమైన కృపాకర్ మాదిగ ప్రయోగించే అక్షర క్షిపణులు కాళ్ల కింద మట్టిని కదిలించి కఠిన నిజాల నిప్పుల్ని రగిలిస్తాయి అని కృపాకర్ రాసిన పంచుకుందాం రా కావ్యాన్ని విశ్లేషిస్తూ ప్రముఖ విమర్శకులు తూము చర్ల రాజారాం అభిప్రాయపడ్డారు. రోజు చూస్తున్న విషయాలనే లోతైన అవగాహనతో కళాత్మకమైన పునర్నిర్మాణం చేయడమే కవిత్వమని స్పందన ద్విదశాబ్ది విశిష్ట పురస్కార గ్రహీత సుంకర గోపాలయ్య తెలియజేశారు. గోపాలయ్య రాసిన మా నాయిన పాట కవితా సంపుటిలో ప్రతి కవితా కొత్త, కొత్త ప్రతీకలు, పదబంధాలతో తాజా పరిమళాన్ని వెదజల్లుతున్నాయని చిత్రావతి కథల రచయిత ఉప్పరపాటి వెంకటేషులు ఆ కావ్యాన్ని విశ్లేషిం చారు. ఒక వ్యాసం కోసం చేసిన పరిశోధన నేపథ్యంలో కల్లు గీత కార్మికుల గురించి సమాజమే తనతో కవిత్వం రాయించిందని స్పందన ద్వి ంశాబ్ది విశిష్ట పురస్కారం అందు కున్న మరోకవి రాఘవేంద్ర తన కావ్యం గురించి అభిప్రా యపడ్డారు. కల్లుగీత కార్మికుల గురించి రాఘవేంద్ర రాసిన కల్లంచు బువ్వ కావ్యంలో సాంధ్రమైన భావు కత పూతతో నిండిన కళాత్మక కవిత్వం ఉందని, కల్లుగీత పని వారల వ్యథలు పాఠకుని కదలించి పరిష్కార దిశగా ఆలోచింప చేస్తాయని వామపక్ష విమర్శకులు కె.నాగే శ్వరాచారి తన అభిప్రా యాన్ని విశ్లేషణ రూపకంగా వ్యక్త పరిచారు. స్పందన ద్విదశాబ్ది ఆత్మీయ సాహితీ పురస్కారం అందుకున్న నెల్లూరు కవి పేరిశెట్ల శివకుమార్ తన జీవితంలోని వివిధ దశలలోని సంఘటనలను సామాజికత కోల్పోకుండా మలిచే ప్రయత్నంలో తన "మొలగొలుకు చేను" కవితా సంపుటిని రచించి నట్లు తెలి యజేశారు. ఈయన కవిత్వంలో బియ్యం పండే నేతలు రొయ్యల చెరు వులయ్యాయని, కార్పోరేట్ కొంగలు జీవన సారాన్ని లాగి వేస్తున్నాయన్న ప్రపంచీకరణ దుష్పరిణామాల నిరసన నిండి ఉందని కావ్యాన్ని విశ్లేషిస్తూ ప్రముఖ కవి యములపల్లి నర్సిరెడ్డి అభిప్రాయపడ్డారు. అంధకారం అలుము కున్న కాగితాలపై అగ్ని శకలాల వాఖ్యాలను పేరుస్తూ రాసినదే తన కావ్య సంపుటి పూల నిప్పులు అని స్పందన ద్విదశాబ్ది ఆత్మీయ పురసా ్కరాన్ని అందుకున్న కవయిత్రి స్వయంప్రభ తెలిపారు. స్త్రీల జీవితంలోంచి ఉబికి వచ్చిన కన్నీటి ధారలే పూల నిప్పుల కావ్యమై సాఫల్య వైఫల్యాల మధ్య జీవిత మలుపును ప్రదర్శిస్తున్నదని కావ్య సమీక్ష చేస్తూ చిలకూరి దీవెన తన విశ్లేషణను తెలియజేశారు. అనంత కవిత్వ వికాసానికి స్పందన సంస్థ 20 ఏళ్లుగా చేస్తున్న కృషిని వక్తలు అభినందించారు. ఈసభలో సాహితీ వేత్తలు శాంతి నారాయణ, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, గోవింద రాజులు, మధురశ్రీ వన్నప్ప, రియాజ్, షరీఫ్, ఈరన్న, మిద్దె మురళీ మొద లగు వారు పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతలతో స్పందన నిర్వహకులు

కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆరవ రోజు ఆదివారం అనంతపురం నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ ఆధ్వర్యంలో ఆరవ రోజున ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ వారోత్సవాలను డిప్యూటీ డైరెక్టర్ సి.శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు. అనంతరం ఈ ముగ్గుల పోటీకి న్యాయ నిర్ణేతలుగా ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, సంస్థ అధ్యక్షులు ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఎల్ఎం.మోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ, ఉప గ్రంథాలయ అధికారి వి.సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు మహిళా దినోత్సవం జరుపుకోవడమైనది. ఉక్కు మహిళా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదు పరి దిశా చట్టం, మహిళా సాధికారతపై చర్చ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అడ్వకేట్ నర్మదా, డిగ్రీ లెక్చరర్ చిట్టెవ్మలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్య క్షులు ఎల్ఎం.వెూహన్‌రెడ్డి, డి.గోవిందరాజులు, ఆర్‌టిడి ిప్యూట కలెక్టర్, ఉప గ్రంథాలయ అధికారి వి.సుబ్బ రత్న మ్మలు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు. సిబ్బంది, పాఠకు లు పాల్గొన్నారు. తదు పరి మక్బుల్ డాన్స్ అకాడమి విజయలక్ష్మి, డాన్స్ అకాడ